# ఐడెంటీ లేని వ్యక్తి రూ.60 లక్షల కుచ్చుటోపి?

- తక్కువ ధరలకే వంట సామాన్లు
- కిల్లో ఫామాయిల్ రూ.110 ఉండగా రూ.70కే విక్రయం
- కిల్లో బెల్లం రూ.65 ఉండగా రూ.35 కే విక్రయం
- లబోదిబోమంటున్న బాధితులు
- గద్వాల పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

గద్వాల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి): ఎలాంటి ఆధారాలు లేని ఓ వ్యక్తి ఓ క్యాంటిన్ లో వంటమాష్టారు గా చేరి అధిక వడ్డీ ఆశ చూపి పరిచయం ఉన్న ప్రతి ఒక్కరిని నమ్మించి సుమారు రూ.60 లక్షలు వసూలు చేసి ఉడాయించిన సంఘటన గద్వాల పట్టణంలో వెలుగులోకి వచ్చింది. కిల్లో ఫామాయిల్ రూ.110 ఉండగా రూ.70కే, కిల్లో బెల్లం రూ.65 ఉండగా రూ.35 కే లభిస్తుండంతో అత్యాస పడిన వ్యాపారులు, పరిచయం ఉన్నవాళ్లు కిరాణం సరుకుల కోసం లక్షల రూపాయాల చెల్లించారంటా. కిరాణా సరుకుల సరఫరా, అధిక వడ్డీ వంటి పలు వ్యాపారాలు చేస్తున్నానంటూ.. లక్ష రూపాయలకు వెయ్యి నుంచి 5 వేల వరకు వడ్డీ ఇస్తానని నమ్మబలికాడు. అధిక వడ్డీకి ఆశపడి జనం డబ్బు ఇచ్చేవారు. కొందరైతే తక్కువ ధరలకే కిరాణం సరుకులు లభిస్తుండటంతో లక్షల రూపాయాలు అడ్వాన్స్ గా చెల్లించారు. ఇలా జనాలతో లక్షల రూపాయాలు కుప్పలు చేసి రాత్రి రాత్రికే ఠికాన మార్చిన వైనం జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని గద్వాల ఆర్టీసి బస్టాండ్ లో చోటు చేసుకుంది. బాధితులు ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఆళ్లగడ్డ కు చెందిన గద్వాల ఆర్టీసి బస్టాండ్ లో గల ఎస్ఎల్ఎన్ క్యాంటీన్ లో వంటమాస్టారు గా చేరారు. వంట మాస్టారుగానే ఉంటూ హెూటల్ కు వస్తున్న ఆర్టీసి డ్రైవర్లు, కండక్టర్ లు, వినియోగదారులను పరిచయం ఏర్పాటు చేసుకున్నాడు. ఇదే క్రమంలో గద్వాల ఆర్టీసి బస్టాండ్ చుట్టు పక్కన గల కిరాణం, హెూటల్స్ కు ఆర్డర్ లపై తక్కువ ధరకే పామాయిల్ నూనె, అల్లం, బెల్లం, తెప్పించి సరఫరా చేసేవాడు. ఇదే క్రమంలో కొందరితో అధిక వడ్డీ ఆశ చూపి లక్షల రూపాయాలు అప్పుగా తీసుకున్నాడు. ఇలా అనేక మంది బాదితులతో లక్షల రూపాయలు వసూళ్లు చేసి ఠికాన ఎత్తి వేయడంతో బాధితులు లబో దిబో మంటున్నారు ఆనవాళ్లు దొరకకుండా.. పరార్ ...?? అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానం వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రతి రోజు జోగుళాంబ గద్వాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆర్టీసి బస్టాండ్, రైల్వే స్టేషన్, ప్రధాన చౌరస్తాలలో గ్రామాలలో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యపరుస్తుంటే.. సాక్షాతు గద్వాల ఆర్టీసి బస్టాండ్ లో ఓ క్యాంటిన్ లో ముక్కుమొఖం తెలియని కొత్త వ్యక్తిని వంట మాష్టార్ గా ఎలా చేర్పిం చుకున్నారో అనేది సందేహం. ఆళ్లగడ్డ ప్రాంతానికి చెబుతున్న వంటమాష్టారు ఆధార్ కార్డు ఇతర ఐండెంటీలు తీసుకోకుండానే పనిలో పెట్టుకోవడం కొసమెరుపు. ఇది ఇలా ఉండగా వంటమాష్టారు చేరిన కొత్త వ్యక్తి తన ఫోన్ నంబర్ కాని తన పోటోలు కాని ఎక్కడ ఎవరికి దొరకకుండా జాగ్రత్తపడటం కొసమెరుపు. వంటమాష్టారు నమ్మి లక్షల రూపాయలు ఇస్తే ఫంగనామ పెట్టడంతో బాధితులు చేసేది ఏమి లేక పోలీసులను ఆశ్రయించారు. గత కొన్నినెలలుగా ఆనవాళ్లు దొరకకుండా వంట మాష్టార్ జాగ్రత్త పడ్డారంటే ఏ మేరకు ప్లాన్ వేశారో ఇట్టే అర్థమవుతోంది. లక్షల కుచ్చుటోపి పెట్టిన వ్యక్తి కోసం గాలింపు పట్టడం పోలీసుల వంతు అయింది.

# గ్రామాల అభివృద్దే నా ధ్యేయం...

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**



జగిత్యాల నవంబర్ 30 (వుదయం ప్రతినిధి) గ్రామాలను అభివృద్ధి చేయడమే నా ధ్యేయం అని జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ అన్నారు గురువారం జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 18 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధిక నిధులు జగిత్యాల నియోజకవర్గానికి కు మంజూరు చేయటం జరిగిందని ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 11.50 కోట్లు జగిత్యాల కు మంజూరు అయ్యాయని గ్రామంలో కాన్ చెరువుకు తుమ్ పెట్టి రైతు సాగు నీటి సమస్య పరిష్కారానికి కృషి చేయటం జరిగిందని జగిత్యాల కు అత్యధిక సామర్థ్యం గల గోదాం ల మంజూరు చేసుకోవడం జరిగిందని జాబితా పూర్ గ్రామంలో సైతం కోట్ల నిధులతో నిర్మాణం కొనసాగుతుందన్నారు గోదాం ఏర్పాటు వల్ల ధాన్యం నిల్వ చేసుకోవచ్చు తద్వారా బ్యాంకు లోన్ తీసుకునే అవకాశం ఉందని డిమాండ్ తగ్గట్లు నిల్వ చేసిన పంట ఉత్పత్తులు అమ్మి రైతులు లాభం పొందవచ్చునని గ్రామంలో అన్ని కుల సంఘాలకు నిధులు మంజూరు చేయటం జరిగిందని కాటమయ్య కిట్ల తో కల్లు గీత కార్మికులకు భద్రత ఉందన్నారు గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనానికి నిధులు మంజూరు చేయటం జరిగిందని పాఠశాల కు ప్రహారీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానన్నారు ఉచిత విద్యుత్ సన్న బియ్యం పంపిణీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లు ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు గ్రామంలో దాదాపు 50 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయటం జరిగిందని 22 మందికి లక్ష రూపాయల చొప్పున వారి ఖాతాల్లో జమ కూడా అయ్యాయన్నారు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా 1 లక్ష లోన్ సదుపాయం కూడా ఉందన్నారు అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అభివృద్ధి కోసం అందరితో కలిసి పని చేస్తానన్నారు కొందరు కావాలని బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు గమనిస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ముస్కు ఎల్లారెడ్డి పెండెం నాగలక్ష్మి రాములు ఎంపీడీవో రమాదేవి డిఈ మిలింద్ ఎంపీఓ రవి బాబు ఏఈ రాజమల్లయ్య మాజీ సర్పంచ్ అంకం సతీష్ సీనియర్ నాయకులు బాల ముకుందం నక్కల రవీందర్ రెడ్డి హరి కిషన్ రావు రాజ గౌడ్ నరేష్ తిరుపతి గంగారం గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# గ్రంథాలయాలను పాఠకులు సద్వినియోగం చేసుకోవాలి

**♦ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలుగా పేరు పొందాయని, పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు అన్నారు.**



గద్వాల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి): జాతీయ గ్రంథాలయ వారోత్సవాల చివరి రోజు గురువారం గద్వాలలోని కేంద్ర గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరై సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాల వేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నిరుద్యోగులకు అన్ని రకాల పుస్తకాలను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు కూడా గ్రంథాలయాలకు తరచూ వస్తూ తమకు అవసరమైన పుస్తకాలను చదివి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు అనంతరం నవంబర్ 14 నుండి 20 వరకు జరిగినటువంటి వివిధ పోటీల్లో గెలుపొందిన ఆయా పాఠశాలల, కళాశాలల విద్యార్థిని, విద్యార్థులకు చిత్రలేఖనం వ్యాసరచన, క్విజ్, మరియు రంగోలి పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు ఈ కార్య క్రమంలో గ్రంథాలయ అధికారి రామాం జనేయులు, గోవర్ధన్, శ్రీధర్, వెంకటేష్, పాఠకులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల అందజేత...

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

కోరుట్ల నవంబర్ 19 (వుదయం ప్రతినిధి)కోరుట్ల పట్టణ సినారె భవన్ లో గురువారం కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి కోరుట్ల మండలానికి సంబంధించిన 40 మందికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు ఇందిరమ్మ ఇండ్ల కమిటీల ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయని కావున నిర్మాణాలు త్వరగా చేపట్టాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇంతకుముందు కోరుట్ల పట్టణానికి 500 ఇండ్లు కోరుట్ల మండలానికి 502 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు గతంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టుకోవడానికి ఎవరు ముందుకు వచ్చేవారు కారని ఇప్పుడు ఇంటి నిర్మాణాలు చేపట్టుకున్న వారి ఖాతాలో డబ్బులు జమవడంతో ప్రతి ఒక్కరు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ముందుకు వస్తున్నారన్నారు గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో వారి కార్యకర్తలకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేశారని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందజేస్తున్నామని తెలిపారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కోరుట్ల నియోజకవర్గానికి కేవలం 600 డబుల్ బెడ్ రూం ఇండ్లను మంజూరు చేశారని కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కోరుట్ల నియోజకవర్గానికి ఇప్పటికే 3500 ఇందిరమ్మ ఇండ్ల ప్రొస్టింగ్ పత్రాలను అందజేయడం జరిగిందన్నారు గతంలో స్వర్గీయ మాజీమంత్రి జువ్వాడ రత్నాకర్ రావు కోరుట్ల పట్టణంలో సుమారు 4500 ఇందిరమ్మ ఇండ్లను అందజేసిన విషయాన్ని జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా గుర్తు చేశారు గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదని మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరుగుతుందని కావున ప్రొసిడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ నూతన రేషన్ కార్డుల మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు



ప్రతిపక్ష నేతలు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదంటూ అసత్యపు ప్రచారం చేపట్టారు కానీ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన ప్రజలు ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో ఇందుకు నిదర్శనం అన్నారు గురువారం రోజున ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న వారిలో ఎవరు ఇంటి నిర్మాణం త్వరగా చేపడితే వారికి ఆడబిడ్డ కట్నం గా 10116 రూపాయలు అందజేస్తానని జువ్వాడి నర్సింగరావు తెలిపారు బుధవారం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం జరిగిందని నియోజకవర్గంలోని లబ్ధిదారులందరికీ చీరల పంపిణీ చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి వాసిద్ లింబాద్రి శంకర్ గౌడ్ నర్సయ్య నవీన్ రెడ్డి రాకేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశం...

**ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు**



కోరుట్ల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో కుంటాల శకుంతల ప్రతాప్ లకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తయిన సందర్భంగా గురువారం గృహ ప్రవేశ వేడుకలకు నిర్వహించారు ఇట్టి గృహ ప్రవేశ వేడుకలకు ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు హాజరయ్యారు అనంతరం లబ్ధిదారులకు ఆడబిడ్డ కానుకగా నూతన వస్త్రాలను అందజేసిన జువ్వాడి నర్సింగ్ రావు అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల ప్రెసిడెంట్ పత్రాలు తీసుకున్నవారు ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు ఇంటి నిర్మాణాలు ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి యూత్ కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి నాయకులు గంగాధర్ చింతకుంట సాయి రెడ్డి సంజీవరెడ్డి పుల్లారెడ్డి హన్మక్క పద్మ రాకేష్ రెడ్డి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి...

**సామాజిక అంశాలపై జిల్లా పోలీసు కళాబృందం ద్వారా ప్రజలకు అవగాహన...**

**కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి...**

**కోరుట్ల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి)** సైబర్ మోసగాళ్ల వలలో చిక్కకుండా అప్రమత్తంగా ఉండాలని కోరుట్ల సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి తెలిపారు జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని కోరుట్ల మండలం మోహన్ రావు పేట గ్రామంలో పోలీస్ కళాబృందం వారు సైబర్ క్రైమ్ గంజాయి నిర్మూలన మూఢ నమ్మకాలు ఆత్మహత్యల నివారణ రోడ్డు ప్రమాదాలు ట్రాఫిక్ నియమాలు గల్ఫ్ ఏజెంట్ల మోసాలు సైబర్ మోసాలు నివారణ పై అవగాహన సీసీ కెమెరాల ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని ఎవరైనా మోసపోయినట్టైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోందని తెలిపారు సిసి కెమెరాలు ఏర్పాటు గ్రామస్తులు సహకరించాలని కోరారు తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలన్నారు యువత చెడు వ్యసనాలకు అలవటు పడకూడదని ప్రభుత్వం పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయన్నారు వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు గ్రామంలో చిన్న చిన్న తగాదాలకు పోయి జీవితం నాశనం చేసుకొవద్దని నేరరహిత గ్రామాలుగా చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచించారు మంత్రాలు తత్రాలు ముడనమ్మకాలు నమ్మవద్దని గ్రామాల్లో ఏ సమ్యస ఉన్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారన్నారు ఈకార్యక్రమంలో పోలీసు సిబ్బంది పోలీస్ కళా బృందం సభ్యులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శన...

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**



కోరుట్ల నవంబర్ 19 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట్ రాఘవపేట్ ఓబులాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ గురువారం సందర్శించి సమగ్రంగా పరిశీలించారు ఈ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహణ సౌకర్యాలు ధాన్యం వాహనాల రాకపోకలను పరిశీలించి ట్రక్ షీట్లలో నమోదైన ధాన్యం వివరాలను తనిఖీ చేసి గత సారి వచ్చిన వడ్లతో పోల్చి ప్రస్తుత సీజన్ రికార్డులను విశ్లేషించారు అనంతరం రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఇప్పటి వరకు చేరిన మొత్తం ధాన్యం ఇంకా ఎంత ధాన్యం రావాల్సి ఉంది అనే అంశాలను సమీక్షించారు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులకు సూచించారు రైతులు ఎక్కువ సేపు వేచి ఉండకుండా వేగవంతమైన కొనుగోలు చర్యలు చేపట్టాలని ఆదేశించారు అలాగే కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే రైస్ మిల్లులకు తరలించేలా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలని లారీ రవాణాలో ఎలాంటి షార్టేజ్ లేకుండా నిశితమైన పర్యవేక్షణ ఉండాలన్నారు ధాన్యం బరువు కొలతలు తేమ శాతం పరీక్షలు సంచుల సీలింగ్ రసీదుల జారీ వంటి అంశాల్లో ఎలాంటి లోపాలు లేకుండా పారదర్శకంగా కొనుగోలు జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు రైతులకు కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు నీడ టోకెన్ వ్యవస్థ రద్దీ తగ్గించే చర్యలు వంటి సౌకర్యాలను మరింత మెరుగుపరచాలని సూచించారు అధికారులు నిరంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షిస్తూ సెంటర్ ఇంచార్జి లతో సమన్వయం చేసుకుంటూ కొనుగోలు సజావుగా జరిగే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ డీసీఓ మనోజ్ కుమార్ తహసిల్దార్ లతో పాటు సంబంధిత శాఖ అధికారులందరూ పాల్గొన్నారు

# రక్తదానం... ఆపదలో ఉన్నవారెందరికో ప్రాణదానం...



కోరుట్ల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) రక్తదానం.. ఆపద సమయాల్లో ప్రాణదానం లాంటిదని కోరుట్ల లయన్స్ క్లబ్ నిర్వాహకులు పేర్కొన్నారు గురువారం కోరుట్ల పట్టణంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు ఎట్టి రక్తదాన శిబిరంలో వెటర్నరీ విద్యార్థులు కళాశాల సిబ్బంది పాల్గొని రక్తదానం చేశారు రక్త దానమే మహాదానం మన యువత చూపిన మహెూన్నత సేవ మెగా రక్తదాన శిబిరాలు సద్వినియోగం చేసుకొని కరుణ హృదయం మానవిశ్వాన్ని చాటి చెప్పాలని వక్తలు పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320జి వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ గుంటుక చంద్రప్రకాశ్ వెటర్నరీ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ దాసరి శ్రీనివాస్ డీఎంహెచ్ఓ ఎల్ శ్రీనివాస్ అసోసియేట్ ప్రొఫెసర్ ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ మంచికట్ల శ్రీనివాస్ కోరుట్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొమ్ముల జీవన్ రెడ్డి కార్యదర్శి ఎలేటి లక్ష్మా రెడ్డి ట్రెజరర్ నల్ల గంగాధర్ లు మాట్లాడుతూ రక్త దానం చేసే పవిత్రమైన పనిలో ముందున్న విద్యార్థులు సిబ్బంది లయన్ సభ్యులకు సేకరించిన రక్త యూనిట్లను రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జగిత్యాల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకుకు తరలించేందుకు పునరంకితమైన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలో లయన్స్ అల్లాడి ప్రవీణ్ మంచాల జగన్ గుంటుక మహేష్ అజయేంధర్ రావు వనపర్తి చంద్రమోహన్ కొమ్ముల జగపతి రెడ్డి పిడుగు గుణాకర్ రెడ్డి గాజంగి నాగభూషణం ధనుంజయ్ కల్లెం గంగారెడ్డి బెజ్జంకి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# ఆత్మ నిర్భర్ పథక లక్ష్యసాధనకు కృషి చేయాలి...



జగిత్యాల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) ప్రధానమంత్రి వీధి వ్యాపారుల ఆత్మనిర్భర్ పథకం అమలు పై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.%శ్రీ% రాజ గౌడ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్లో నిర్వహించారు ఇందులో ప్రధానమంత్రి వీధి వ్యాపారుల ఆత్మ నిర్భర పథకం అమలు లక్ష్య సాధనకై మున్సిపల్ కమిషనర్లు బ్యాంకు మేనేజర్లు సెన్సెస్ టౌన్స్ సంబంధించిన కోరుట్ల మెట్పల్లి జగిత్యాల అర్బన్ ఎంపీడీవోలు కృషి చేయాలని తద్వారా పట్టణాలలోని వీధి వ్యాపారులు వారి యొక్క వ్యాపార అభివృద్ధికై బ్యాంకుల ద్వారా ఆర్థిక సహాయం పొందుటకు తగు చర్యలు గైకొనాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజా గౌడ అధికారులకు సూచించారు వీధి వ్యాపారులకు వారి యొక్క వ్యాపారాలకు అనుగుణంగా వెండింగ్ జోన్స్ పునర్ధించాలని అందులకు పోలీస్ టౌన్ ప్లానింగ్ అధికారుల సహకారంతో వెండింగ్ జోన్లను పునరుద్ధించాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశాలు జారీ చేశారు ఈ పథకం క్రింద అర్హులైన వీధి వ్యాపారులకు త్వరితగతిన లోన్లు ఇవ్వడానికి జిల్లాలోని బ్రాంచి మేనేజర్లకు తగు సూచనలు చేయాల్సిందిగా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామ్ కుమార్ సూచనలు జారీ చేశారు నిర్ణీత సమయానికి టార్గెట్స్ పూర్తి చేయాలని మెప్మా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు ఈ సమావేశంలో ఏఎస్పి వెంకటరమణ మున్సిపల్ కమిషనర్లు రవీందర్ మోహన్ శ్రీనివాసరావు మనోహర్ కోరుట్ల మెట్పల్లి జగిత్యాల అర్బన్ ఎంపీడీవోలు రామకృష్ణ సురేష్ విజయలక్ష్మి మెప్మా ఏవో శ్రీనివాస్ గౌడ్ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామ్ కుమార్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ మేనేజర్ శశిధర్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు ప్రతినిధి ధీరజ్ మెప్మా డిఎంసి సునీత టీఎంసీలు రజిత శ్రీరామ్ శివకుమార్ సిఓ లు రాధ శరణ్య తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం...

## కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు





కోరుట్ల నవంబర్ 19 (వుదయం ప్రతినిధి) కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో గురువారం పేస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పేస్ అధ్యక్షులు ఎలిశెట్టి భూమారెడ్డి కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి కోరుట్ల మండల తహసిల్దార్ కృష్ణ చైతన్యలతో కలిసి ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం 44 కిలోలు తూకం వేసేదని కానీ ప్రజా ప్రభుత్వంలో 41 కిలోలతో మాత్రమే తూకం వేయడం జరుగుతుందని కావున రైతులు గమనించాలని కోరారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉండే ప్రభుత్వం అని అన్నారు రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించుకోవాలని సూచించారు గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఎకరాకు సుమారు 5000 రూపాయల వరకు రైతులు లాభం పొందుతున్నారన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో వరి ధాన్యం గ్రేడ్ ఏ 2389 రూపాయలు సాధారణ రకానికి 2369 రూపాయలుగా మద్దతు ధర అందజేస్తుందని సన్న రకం వరి ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు ప్రజలు ప్రజా పాలనపై సంతృప్తిగా ఉన్నారని అందుకు నిదర్శనమే ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు నిదర్శనం అన్నారు ఈ కార్యక్రమంలో పేస్ చైర్మన్ ఎలిశెట్టి భూమారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తాహసిల్దార్ కృష్ణ చైతన్య కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి...

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా రైస్ మిల్లులకు పంపించాలి...

## అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బీఎస్ లత





జగిత్యాల నవంబర్ 19 (వుదయం ప్రతినిధి) కొనుగోలు కేంద్రాలకి వచ్చిన ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత అన్నారు గురువారం ఎండపల్లి మండలం గుల్లకోట అంబారి పేట్ గ్రామాలు వెల్గటూర్ మండలం శాఖాపూర్ ముక్కట్రావ్ పేట్ సంకెనపల్లి గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి ఎస్ లత మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే.రోజు రైస్ మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని తెలిపారు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన వసతులు కల్పించాలన్నారు రైస్ మిల్లుల వద్ద ఎటువంటి జాప్యం లేకుండా దిగుమతి అయ్యేలా చూడాలన్నారు హమాలీల సమస్య లేకుండా జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో వెల్గటూరు ఎండపెల్లి తహశీల్దార్లు సివిల్ సప్లై అధికారులు సెంటర్ ఇంచార్జులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు...



కోరుట్ల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో గీత జయంతిని పురస్కరించుకుని నవంబర్ 20న కోరుట్ల పట్టణ వాసవి కళ్యాణ భవనంలో నిర్వహించిన భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు విజయవంతంగా మూసాయి జిల్లాలోని వివిధ పాఠశాలల నుండి సుమారు 100 మంది విద్యార్థులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు ఇట్టి పోటీలో ఆరవ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు పదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులు అలాగే 18 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల వయస్సు గల పెద్దలు పాల్గొన్నారు విద్యార్థులు 14వ అధ్యాయమైన గుణత్రయ విభాగయోగం 16వ అధ్యాయమైన దైవాసుర సంపద్విభాగయోగం నుండి శ్లోకాలను కంఠస్థం చేసి ప్రస్తావించారు పెద్దల విభాగం నిత్యజీవితంలో భగవద్గీత బాగా విశ్లేషణ అనే అంశంపై పాల్గొన్నారు పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిలో విశ్వశాంతి హై స్కూల్ కు చెందిన బి వైష్ణవి 138/150 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచారు విశ్వశాంతి హై స్కూల్ కు చెందిన వి ధనుశ్రీ 136/150 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్ స్నేహిత 135/150 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు చిన్న వర్గంలో గొల్లపల్లి మండలం దత్నూరు కు చెందిన 145/150తో పి శనితా ప్రథమ స్థానం కోరుట్ల పట్టణ పాఠశాలకు చెందిన ఎం శ్రీకృతి ద్వితీయ స్థానం కోరుట్ల విశ్వశాంతి పాఠశాల చెందిన బి లాస్య తృతీయ స్థానంలో నిలవడమే కాకుండా శ్రేష్ట స్థాయిలో కంఠస్థం చేసి ప్రశంసలు పొందారు పెద్దల విభాగంలో కోరుట్ల పట్టణానికి చెందిన కల్వకుంట్ల నితిన్ కుమార్ ప్రథమ స్థానం జగిత్యాల కు చెందిన ఆర్ కృష్ణయ్య ద్వితీయ జిల్లా రజిని తృతీయ బహుమతులు పొంది తమ భావ విశ్లేషణతో అందరినీ ఆకట్టుకొని విజేతలుగా నిలిచారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి గంగుల నరేశం విచ్చేసి విద్యార్థులను అభినందించారు న్యాయ నిర్ణయతలుగా బట్టు హరికృష్ణ మనోహర చారి మర్రి భాస్కర్లు సేవలందించి పోటీలను న్యాయంగా నిర్వహించారు కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించిన ప్రోగ్రాం కన్వీనర్ మంచాల జగన్ తిరుమల తిరుపతి దేవస్థాన హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రాం ఆఫీసర్ రామిరెడ్డి కృష్ణమూర్తి ధర్మాచార్య వీరన్న లు పాల్గొని కార్యక్రమానికి శోభ చేకూర్చారు భగవద్గీత సారాంశాన్ని పిల్లల్లో యువతలో నాటే ఈ కార్యక్రమం జిల్లాలో ధార్మిక సాంస్కృతి పట్ల ఆసక్తిని పెంపొందించిందని నిర్వాహకులు తెలిపారు

## కొనుగోలు కేంద్రం సందర్శన...

## భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు



మెట్ పల్లి నవంబర్ 20 (వుదయం విలేఖరి) మల్లాపూర్ మండల మార్కెట్ యార్డును గురువారం సందర్శించిన జగిత్యాల జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు 40 రోజులుగా మొక్కజొన్న కొనుగోలులో జాప్యం జరుగుతుందని రైతులు వివరించగా వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు సూచనలు చేశారు వారం రోజులుగా మార్కెట్ యార్డుకు రాకపోవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని తీసుకున్న ఫిర్యాదును పరిగణించిన కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మార్క్ ఫెడ్ డిఎం అధికారంతో మాట్లాడి కొనుగోలు వేగవంతం చేయాలని సూచించారు రైతులకు ఇబ్బంది కలగకుండా వెంటనే తరలింపు బరువు తూకం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు అవసరమైన గన్ని సంచులు సిబ్బంది వంటి సౌకర్యాలను పెంచాలని అధికారులను కోరారు రైతులు ఉదయం వచ్చిన వెంటనే వరి ధాన్యం నమోదు స్లీపింగ్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని చూపించారు రైతుల పట్ల ఉన్న నిబద్ధతను నిలబెట్టే విధంగా అన్ని కొనుగోలు కేంద్రాలు సమర్థవంతంగా పనిచేయాలని తెలిపారు రైతుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ తన వంతు కృషి చేస్తానని విద్యాసాగర్ రో హామీ ఇచ్చారు

# కార్తిక అమావాస్య సందర్భంగా మహా రుద్రాభిషేకం అన్న పూజా...



కోరుట్ల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ బస్టాండ్ రోడ్ లో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో గురువారం కార్తీక మాస అమావాస్య పురస్కరించుకొని మహా రుద్రాభిషేకం అన్న పూజా కార్యక్రమం నిర్వహించారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎం విక్రమ్ జూనియర్ అసిస్టెంట్ పేడిపల్లి నర్సయ్య అర్చకులు ఉద్దండి శ్రీకాంత్ శ్రీధర్ శ్యాంసుందర్ ఆలయ కమిటీ మాజీ సభ్యులు గుంటుక జ్ఞానేశ్వర్ గాండ్లోజి రాజయ్య అన్నం హరీష్ కైంకర్య భక్తులు నీలి శ్రీనివాస్ కొమ్ముల జీవన్ రెడ్డి మోదికొండ మనోజ్ ముక్కా చిన్న ధర్మరాజు గాండ్లోజి శ్రీనివాస్ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు...

## అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ బి రాజా గౌడ్



జగిత్యాల నవంబర్ 19 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా గ్రంథాల సంస్థ ఆధ్వర్యంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు గురువారం ముగింపు సమావేశం నిర్వహించారు ఇట్టి సమావేశానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ పర్సనల్ ఇన్చార్జ్ జిల్లా గ్రంథాలయ సంస్థ బి రాజా గౌడ్ చేసి ముగింపు సమావేశాన్ని ప్రారంభించారు ఇట్టి కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి రాములు హాజరై గత వారం రోజులుగా విద్యార్థిని విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి గెలుపొందిన విభజితులకు బహుమతులను ప్రధానం చేశారు అనంతరం అడిషనల్ కలెక్టర్ బి రాజా గౌడ్ మాట్లాడుతూ పిల్లలకు గ్రంథాలయం యొక్క ప్రాధాన్యతను వివరించారు ప్రతిరోజు గ్రంథాలను వెళ్లి పుస్తకాలు చదువుకునే అలవాటు చేసుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు ఇట్టి కార్యక్రమంలో డిఈఓ రాములు గ్రంథాలయ సంస్థ అధికారులు స్థానికపూర్వ ప్రముఖులు వివిధ పాఠశాల కళాశాలకు సంబంధించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధంగా ఉండాలి...

## రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ రాణి కుముదిని

## 3 విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రణాళికలు సిద్ధం...

## గ్రామపంచాయతీ ఎన్నికల సన్నద్ధత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఎన్నికల సంఘం కమీషనర్





జగిత్యాల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ రాణి కుముదిని అన్నారు గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఓటర్ జాబితా తయారీ పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ రాణి కుముదిని జిల్లా కలెక్టర్లు ఎస్పీ లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలు తొందరలో నిర్వహణకు ప్రభుత్వం నిర్ణయించిందని సజావుగా ఎన్నికల జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు 3 విడతల్లో పంచాయతీ ఎన్నికల నిర్వహించాలనుకుంటే ప్రతి ఫేజ్ లో ఏ మండలాల్లో ఎన్నికలు జరగాలో జిల్లా వారీగా ప్రణాళిక అందించాలన్నారు పాత పద్ధతిలో రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు సెప్టెంబర్ 2న విడుదల చేసిన పంచాయతీ తుది ఓటర్ జాబితా సంబంధించి ఫిర్యాదులు అభ్యంతరాలను స్వీకరించి నవంబర్ 22 లోపు పరిష్కరించాలన్నారు నవంబర్ 23న ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి పోలింగ్ కేంద్రాలు ఫోటోలతో కూడిన ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి కావాలన్నారు ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తర్వాత ఎంసిసి నిబంధనలు తప్పనిసరిగా అనుసరించాలన్నారు ఎంసిసి ఉల్లంఘన పై వచ్చే ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి యంత్రాంగం సిద్ధం చేసుకోవాలన్నారు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికలకు కలెక్టర్లు సన్నద్ధంగా ఉండాలని జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని కలెక్టర్లకు సూచించారు రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎస్పీలకు సూచించారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి రాజ గౌడ్ జడ్పీ సీఈఓ గౌతమ్ రెడ్డి జిల్లా పంచాయతీ అధికారి రేవంత్ సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నిరుపేదల పెన్నిధి సీఎం సహాయ నిధి...

**: మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్**




కుత్బుల్లాపూర్, నవంబర్ 20,(ప్రుదయం ప్రతినిధి),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మంజూరు చేయించిన 73,500/- రూపాయల విలువగల సీఎం సహాయనిధి చెక్కులను నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కు చెందిన ముగ్గురు లబ్ధిదారులకు మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు పెద్దిరెడ్డి సుజాత, బాలాజీ నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధనరాజ్ యాదవ్ మాట్లాడుతూ సీఎం సహాయనిధి నిరుపేదలకు గొప్ప వరం అని ఈ సదుపాయాన్ని అర్హులు అందరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మున్సిపల్ కార్మికులపై సూపర్వేజర్ల పెత్తనం అరికట్టాలి...

**: ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్.**



కుత్బుల్లాపూర్, నవంబర్ 20,(ప్రుదయం ప్రతినిధి),
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పని చేసే సిబ్బందిని, కార్మికులను కొంత మంది సూపర్వేజర్లు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ షబ్బీర్ అలీ, శానిటైజర్ ఇంచార్జ్ జయ్ రాజ్ కి పిర్యాదు చేసారు. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పాటు అయినా తరువాత కొంత మంది స్వార్థ రాజకీయాల కోసం అనేక విధాలుగా కార్మికులను సూపర్వేజర్లు, వార్డు ఆఫీర్సలు ఇబ్బంది చేస్తున్నారని నేటికీ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అందరిని కలుపుకొని అనేక పోరాటాలు నిర్వహిస్తున్నామని కార్మికలకు ఇబ్బంది కల్పించే సూపర్వేజర్లను బదిలీ చేయాలనీ లేదా వారిపై చర్యలు తీసుకోవాలని డిమైండు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మున్సిపల్ అధ్యక్షులు ఆశి. యాదయ్య, పొన్నికంటి దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

# విధినిర్వహణలో నిర్లక్ష్యం చేస్తూ

**విద్యార్థులపై దురుసుగా ప్రవర్తించిన ఉపాధ్యాయుల పై సస్పెన్స్ వేటు**
**హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు తల్లిదండ్రులు**

రాయపర్తి నవంబర్ 20 (ప్రుదయం ప్రతినిధి) : విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారి భవిష్యత్తును సరిదిద్దవలసిన ఉపాధ్యాయులె విధినిర్వహణలో అలసత్వం నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ విద్య వ్యవస్థకే చెడ్డ పేరు తెస్తుంటే విద్య వ్యవస్థలు ఏ మై పోవాలి ! వివరలలోనికి వెళితే

మండల కేంద్రంలోని ఎంపీపీస్ మహబూబ్ నగర్ పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు డి. జగన్మోహన్ ఎస్జీటీ మరియు అసిస్టెంట్ జి. వెంకటేశ్వర్లు ఎస్జీటీ విధి నిర్వహణలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తూ విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నందున కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాశాఖ అధికారి పాఠశాలను పలుమార్లు సందర్శన,చేసి విద్యార్థుల తల్లితండ్రుల ఆరోపణలు విచారించి జిల్లా విద్యాశాఖ అధికారి వరంగల్ నివేదించగా ఉపాధ్యాయుల ఇద్దరినీ అనగా 20. 11. 2025. న సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి తెలిపారు.

## వందేమాతరం సామూహిక గీతాలాపన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్



సంగారెడ్డి జిల్లా,పటాన్చెరు ,నవంబర్ 20 (ప్రుదయం ప్రతినిధి): డిసెంబర్ 1వ తేదీన పటాన్చెరు పట్టణంలో నిర్వహించ తలపెట్టిన వందేమాతరం 150 వసంతాల సామూహిక గీతాలాపన కార్యక్రమ ఏర్పాట్లను పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పరిశీలించారు. గురువారం సాయంత్రం వివిధ శాఖల అధికారులతో కలిసి పటాన్చెరు పట్టణంలోని నొవపాన్ పరిశ్రమ సమీపంలో గల ఖాళీ స్థలంలో కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు తెలిపారు. 30 వేల మంది విద్యార్థులు ఒకే సమయాన సామూహిక గీతాలాపన చేసేలా కార్యక్రమాన్ని తీర్చిదిద్దినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్, సిఐ వినాయక్ రెడ్డి, జాతీయ రహదారుల సంస్థ డి ఈ రామకృష్ణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మండల విద్యా శాఖ అధికారి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజా ప్రభుత్వం...

**ఇంటికి వెళ్లి ప్రొసీడింగ్ పత్రం అందజేత...**
**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల నవంబర్ 20 (ప్రుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామానికి చెందిన మోర్తాడ్ స్వప్న కు మంజూరైన ఇందిరమ్మ ఇంటి ప్రొసీడింగ్ పత్రాన్ని గురువారం గ్రామంలోని వారి ఇంటికి ప్రొసీడింగ్ పత్రాన్ని అందజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి యూత్ కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి కిసాన్ కాంగ్రెసర్ జిల్లా ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి నాయకులు గంగాధర్ చింతకుంట సాయిరెడ్డి సంజీవరెడ్డి పుల్లారెడ్డి హన్మక్క పద్మ రాకేష్ రెడ్డి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు

# హైమాస్ లైట్ల ప్రారంభం...



**ప్రధాన కూడళ్ల వద్ద రాత్రివేళ ప్రజలకు ఇబ్బంది కలకూడదని హైమాస్ లైట్ల ఏర్పాట్లు...**
**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

కోరుట్ల నవంబర్ 20 (ప్రుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ 13వ 17వ వార్డులలో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్లను పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులతో కలిసి ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేయడమే కాకుండా ప్రధాన కుడళ్ళ వద్ద ప్రజలకు రాత్రి వేళలో ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో హైమాస్ లైట్లను ప్రారంభించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సోగ్రాభి కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రైతు గోస పట్టించుకోని ప్రభుత్వం

**నష్టపోయిన రైతులకు మీరు ప్రకటించిన 10 వేలు వెంటనే ఇవ్వాలి**
**ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్**



జమ్మికుంట ,నవంబర్ 20 (ప్రుదయం ప్రతినిధి): పంటలు చేతికి వచ్చాయి కానీ కాంటాలు లేవు, మిల్లుల్లో రోజుల తరబడి ధాన్యం దింపుకోకుండా ఇబ్బంది పెడుతున్నారు. క్వింటాల్ కి 8 కేజీల తరుగు తీస్తున్నారు. ఆరుగాలం కష్టపడితే ఈ దోపిడీ ఎందీ అని రైతులు అడుగుతున్నారు. మీరు సన్న వడ్లకు ఐదువందల రూపాయల బోనస్ ఇస్తా అన్నారు.. ఇంకా అందరికీ అందలేదు ఈసారి అయినా ప్రతి రైతుకు అందించాలని కోరుతున్నాను. - రెండు లక్షల రుణమాఫీ కూడా ఇంకా పెండింగ్ లో ఉంది. - వర్షాలు పడి వరి మునిగింది, తుఫాను మట్టి పాలు చేసింది.. - నష్టపోయిన రైతులకు మీరు ప్రకటించిన 10 వేలు వెంటనే ఇవ్వాలానీ డిమాండ్ చేసారు. - పత్తి విషయంలో కూడా నాన్చకుండా కొనుగోళ్లు చేయాలి. - 7 క్వింటాల్ నిబంధన లేకుండా కొనుగోళ్లు చేయాలని కోరుతున్నాం. సీసీఐ కూడా వర్షం వల్ల నష్టపోయి ఉన్నారు కాబట్టి నిబంధనలు సడలించాలి. - ఫసల్ భీమా రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో చెల్లిస్తే రైతులకు ఇబ్బంది ఉండేది కాదన్నారు.

**మెజారిటీ సీట్లు మావే :**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాల్లో అత్యధిక వార్డు మెంబర్స్, సర్పంచులను, ఎంపీటీసీ,ఎంపీపీ, జీపీటీసీలను గెలిపించుకుంటాం. - వీరంతా ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉంటారు. వారికి ఉన్నంత అవగాహన మాకు కూడా ఉండదు. - ఎమ్మెల్యేగా గెలవాలి అంటే వీరి పాత్ర కీలకం. - ఈ సారి స్థానిక సంస్థల ఎన్నికలకు ఎక్కువ ప్రాధాన్యత ఉంది. - రెండు మున్సిపాలిటీలలో కూడా బూత్ పటిష్టం చేసుకొని గెలిపించుకుంటాం. - 107 గ్రామ పంచాయితీలలో మెజారిటీ గెలిచే సత్తా మాకే ఉంది. - ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎలా కష్టపడ్డానో ఇప్పుడు కూడా అంతే కష్టపడి గెలిపించుకుంటాం. - త్వరలోనే నాయకులు కార్యకర్తలందరితో స్ట్రాటజీ మీటింగ్ పెట్టుకుంటాం. - సర్పంచ్ లను గెలిపించుకొనే భాద్యత నాది. నేను ఇక్కడికి వచ్చాక గత 20 ఏళ్లలో జెడ్పీటీసీ,ఎంపీపీ, మున్సిపల్ చైర్మన్ ఓడిపోయింది లేదు. 80 శాతం సర్పచులు మావే. ప్రతి ఎన్నికలో భారీ మెజారిటీతో గెలిపించుకున్నామన్నారు.. హుజూరాబాద్ ప్రజలకు నా విజ్ఞప్తి మా వాళ్ళని గెలిపించి ఇవ్వండి. పనులు చేయించే జిమ్మేదార్ నాది అని హామీ ఇస్తున్న. - నేను ఎమ్మెల్యేగా గెలిచిన ఒక సవత్సరం తరువాత ఏడాదిగా ఏం చేశారు అని ధర్నా చేశారు.. - మరి ఇప్పుడు గెలిచి రెండేళ్లు అవుతుంది ఏం చేశారు.. మీ ముఖం ఎక్కడ పెట్టుకుంటారు అని అడుగుతున్న. - ప్రజలు చీకట్లో ఉండి పోయినం బిడ్డ అని ఏడుస్తున్నారు. అయిపోయింది ఏదో అయిపోయింది అప్పుడప్పుడు రా బిడ్డ అని అడుగుతున్నారు. నువ్వు రాకపోతే వెలుగు లేదని ప్రజలంటున్నారు. - నేను మీడియాను, సోషల్ మీడియాను నమ్ముకున్న వాణ్ణి కాదు. - ప్రజలను, ధర్మాన్ని, వనిని నమ్ముకున్న వాణ్ణి. - 25 ఏళ్లు ఇలానే బ్రతికిన. ఉన్నదాన్నే చెప్పుకునే తెలివి లేని వాళ్ళం. నన్ను 25 ఏళ్లు గుండెల్లో పెట్టుకున్న గడ్డ హుజూరాబాద్. ఈ ప్రజలను ఎలా మర్చిపోతా. - తట్టెడు మట్టి తీయలేదు అన్నారు కదా.. మీరు వంద స్పీడ్ తిరుగుతున్న 4 లైన్ల రోడ్లు ఎవరు వేశారు? - కంటిరెప్పపాటు కరెంటు పోకుండా ఉండే సబ్ స్టేషన్లు ఎవరు కట్టించారు, - ఎప్పుడు జలకళ ఉండేలా చెక్ డామ్ లు నిర్మించింది ఎవరు, - కమలాపూర్లో ఎడ్యుకేషన హబ్ తయారు చేసింది ఎవరు.. - ఇవన్నీ మా ప్రజలకు తెలుసు. - దొంగముఖాలకు అర్థం కావు.. అబద్ధాలు నమ్ముకొని బ్రతికే వారు.. వారికి ప్రజలే బుద్ధి చెప్తారు.

# పాదయాత్రను విజయవంతం చేయండి...

కోరుట్ల నవంబర్ 20 (ప్రుదయం ప్రతినిధి) దేశ నిర్మాణ దిశగా యువతలో స్ఫూర్తిని నింపుతున్న సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్ కోరుట్ల కు సంబంధించిన తేదీ 22 11 2025 ఉదయం 9 గంటలకు కోరుట్ల మినీ స్టేడియం ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి బయలుదేరి నంది కమాన్ చౌరస్తా కార్గిల్ చౌరస్తా శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ గాంధీ రోడ్ మీదుగా కోరుట్ల మినీ స్టేడియం ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు కొనసాగుతుంది కావున సర్దార్ఏ150 యూనిట్ మార్చిలో (పాదయాత్రలో) చురుకుగా పాలు పంచుకోవాల్సిందిగా యువతకు విద్యార్థులకు ఎన్సిసి ఎన్ఎస్ఎస్ భారత్ స్కాట్ సైడ్ గైడ్స్ విద్యార్థులకు ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులు పత్రికా ప్రతినిధులు తెలంగాణ పౌరులు అధిక సంఖ్యలో పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నట్లు మేరా యువభారత్ డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ ఎం వెంకట్ రాంబాబు తెలిపారు

# వైభవోపేతంగా కార్తీకమాస ముగింపు అనంత దీపోత్సవం





ధర్మపురి ,నవంబర్ 20(ప్రుదయం విలేకరి):ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహా స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో గురువా రం కార్తీకమాసం ముగింపు సంద ర్భంగా గోదావరి నది హారతి లో భాగంగా స్థానిక శారదా మహిళా మండలి సభ్యులు,వాసవి మహి ళా మండలి సభ్యులు తిరుమల సేవా గ్రూప్ కరీంనగర్ సభ్యులు , శ్రీవల్లి సేవ గ్రూప్ పెద్దపెల్లి ,దేవ స్థానం అర్చకులు సిబ్బంది భక్తులు శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయం నుండి మేళతాళాలతో, హరి నామ సంకీర్తనలతో గోదావరి నదివరకు వచ్చి విశేష పూజల అనం తర అనంత దీపోత్సవం నిర్వహించి, అనంతరం గోదావరి నదిలో దీపాలు సమర్పించడం జరిగింది.ఈ కార్యక్ర మంలో దేవస్థానం కార్యనిర్వ హణా ధికారి సంకటాల శ్రీనివాస్,సీఐ రాం నరసింహా రెడ్డి దంపతులు,ధర్మకర్తల మండలి సభ్యులు, వేదపం డితులు బొజ్జ రమేష్ శర్మ ,సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్, ఉప ప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసా చార్య లు,ముఖ్య అర్చ కు లు నంబి శ్రీనివాసాచార్యులు,అభిషేకం పురోహి తులు బొజ్జ సంతోష్ కుమార్,రాజ గోపాల్,అర్చకులు, సిబ్బంది,మహిళలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, పార్టీ శ్రేణులను ఏకతాటిపైకి రావాలి

**పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన కేంద్ర మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషి**





నల్లగొండ ,నవంబర్ 20 (ప్రుదయం ప్రతినిధి): స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, పార్టీ శ్రేణులను ఏకతాటిపైకి తీసుకురావడానికి నల్గొండ జిల్లా బీజేపీ కార్యాలయంలో ఒక ముఖ్య సమావేశం జరిగింది.ఈ సమావేశానికి కేంద్ర మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషీ ముఖ్య అతిథిగా హాజరై, రాబోయే ఎన్నికల సందర్భంలో పార్టీ సిద్ధత, బూత్ మేనేజ్మెంట్, ప్రజల అనుసంధానం వంటి అంశాలపై కీలక సూచనలు చేశారు.ఈసమావేశంలో జిల్లా ఎన్నికల ప్రభారి, మాజీ ఎంపీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పాల్గొని, జిల్లా స్థాయి పార్టీ బలోపేతంపై, గ్రామం నుంచి బూత్ వరకు అమలు చేయాల్సిన కార్యాచరణ ప్రణాళికపై స్పష్టమైన దిశానిర్దేశం అందించారు.ఈ సమావేశానికి జిల్లా ప్రధాన నాయకులు, మండల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, కౌన్సిలర్లు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ వ్యూహాత్మకంగా బలంగా పోటీ చేయడం ప్రతి బూత్లో ఓటర్లను చేరుకునే ప్రత్యేక కార్యక్రమాల అమలుప్రజా సమస్యలను గుర్తించి పార్టీ వేదికగా పరిష్కారం కోసం చురుకైన చర్యలు గ్రామం నుండి జిల్లా వరకు పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంవంటి అంశాలపై పార్టీ శ్రేణులకు మార్గదర్శకాలు అందించారు.పార్టీ శ్రేణులంతా ఏకమై, అంకితభావంతో పనిచేస్తే రాబోయే ఎన్నికల్లో ప్రతి బూత్లో బీజేపీ ముందంజలో నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషీ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం గత 11 సంవత్సరాలుగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు నిష్పక్షపాతంగా, స్పష్టంగా వివరించే బాధ్యత ప్రతి కార్యకర్తదేనని పేర్కొన్నారు.సమావేశం ముగింపులో మండల మరియు బూత్ స్థాయిల్లో ప్రత్యేక సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. వీరేందర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, కిసాన్ మోర్చా జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య, రాష్ట్ర నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, మండల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలకు చీరలు ఇస్తే వారు "కోటీశ్వరులు" ఎట్లా అవుతారు..

**చీరలు ఇస్తే మహిళల ఉన్నతి ఎట్లా జరుగుతుంది?**
**సారె అంటే రేవంత్ రెడ్డి కి అర్థం తెలుసా? సారె ఎవరు ఎవరికి, ఏ సందర్భంలో ఇస్తారు?**
**సారె రూపంలో ఆడబిడ్డల తెలంగాణ సాంప్రదాయాన్ని అవమానించొద్దు**
**కేవలం ఎన్నికల వేళ చీరలు ఇచ్చి మోసం చేయాలనుకోవడం దుర్మార్గం**
**చీరలు పంపిణీ చేస్తున్న ఉద్దేశ్యం రాబోయే లోకల్ బాడీ ఎలక్షన్స్ కోసం మాత్రమే**
**బిజెపి తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి**

హైదరాబాద్ : నిన్న సీఎం రేవంత్ రెడ్డి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కానీ కోటి మంది మహిళలకు చీరలు ఇస్తే వారు "కోటీశ్వరులు" ఎట్లా అవుతారో మహిళలందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. చీరల పంపిణీ ద్వారా మహిళల ఉన్నతి, తెలంగాణ ప్రగతి జరుగుతుందని రేవంత్ రెడ్డి చెబుతున్నారు. చీరలు ఇస్తే మహిళల ఉన్నతి ఎట్లా జరుగుతుంది? దాని ద్వారా తెలంగాణ ప్రగతి ఎట్లా జరుగుతుంది? అనేది రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి డిమాండ్ చేసారు. గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ సారె రూపంలో చీరలు పెట్టాలని ఒక ఆలోచన వచ్చింది - అది మంచిదే.కానీ%ా% సారె అంటే రేవంత్ రెడ్డి కి అర్థం తెలుసా? సారె ఎవరు ఎవరికి, ఏ సందర్భంలో ఇస్తారు అనేది రేవంత్ రెడ్డికి తెలుసా?సారె అంటే ం బియ్యం నుంచి బంగారం వరకూ, పుట్టింటి వాళ్లు ఆడపిల్లలకు ఇచ్చే ఒక ఆభరణం. దాన్ని మీరు ఏ సందర్భంలో ఇస్తున్నారు? అనేది ముఖ్యంగా రేవంత్ రెడ్డి గారు తెలుసుకోవాలి.రేవంత్ రెడ్డికి నిజంగా మీ బానిసత్వ స్వభావాన్ని నిరూపించుకోవాలని అనిపిస్తే ం ఇందిరాగాంధీ జయంతి నుంచి సోనియా గాంధీ జయంతి (డిసెంబర్ 9) వరకు 21 రోజులు జపమాల వేసుకోండి. వారికి పొర్లుదండాలు పెట్టండి. కానీ సారె రూపంలో ఆడబిడ్డల తెలంగాణ సాంప్రదాయాన్ని అవమానించొద్దు.ఈ రాష్ట్రంలో కోటి 68 లక్షల మహిళలు ఉన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం కేవలం కోటి చీరలు మాత్రమే పంచుతానంటోంది. మిగతా 68 లక్షల మహిళలు ఎందుకు కనిపించడం లేదు..?సారె పెట్టాలంటే దానికి ఒక సందర్భం ఉంటుంది. మరి ఇప్పుడు ఏ పండగ ఉంది?కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చిన తర్వాత ం రెండు దసరాలు, రెండుసార్లు దీపావళి, రెండు ఉగాదులు.. ఇలా పండుగలు వచ్చాయి. అప్పుడు గుర్తుకురాని మహిళలు.. ఇప్పుడు అకస్మాత్తుగా ఏ సందర్భంలో గుర్తొచ్చారు? ఇప్పుడు సడెన్గా వారి మీద ప్రేమ కురిపించి చీరలు పెట్టడం వెనుక అర్థం ఏంటి?అదికాక ం ఈ చీరల

# మొక్కను పెంచుదాం భూమిని కాపాడుదాం.





మధిర,నవంబర్ 20(వుదయం ప్రతినిధి)మడుపల్లి గ్రామంలోని ప్రభుత్వ హై స్కూల్ లో ట్రీ ప్లాంటేషన్ మరియు క్లైమేట్చేంజ్ అవేర్నెస్ ప్రోగ్రాం ఘనంగానిర్వహించారు. ఈకార్యక్రమాన్ని హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు తోటానరసింహారావుఆధ్వర్యంలో సిబ్బంది సహకారంతో చేపట్టారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,గ్రామస్తులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వాతావరణ మార్పుల ప్రభావాలు, పర్యావరణ సంరక్షణ అవసరం,చెట్ల పెంపకం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ప్రాంగణ పరిసరాల్లో చెట్లను నాటారు. ఈ కార్యక్రమాన్ని షేర్ స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో నిర్వహించడం విశేషం. పర్యావరణ రక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

# రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆన్లైన్ క్రైమ్ రివ్యూ మీటింగ్






గద్వాల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి)2025 సంవత్సరం జనవరి నుండి సెప్టెంబర్ వరకు క్రైమ్ రివ్యూ మీటింగ్ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రోజు ఆన్లైన్ ద్వారా నిర్వహించబడింది ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా నేర పరిస్థితులు, కేసుల విచారణ పురోగతి, శాంతి భద్రతా చర్యలు, మహిళా–శిశు భద్రత, సైబర్ నేరాల నియంత్రణ వంటి ముఖ్య అంశాలపై సమగ్ర సమీక్ష చేపట్టారు ఈ క్రైమ్ రివ్యూ మీటింగ్లో జోగులాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు హాజరై జిల్లా నేర గణాంకాలు, పెండింగ్ కేసులు, దర్యాప్తుల పురోగతి నేర నియంత్రణ కోసం చేపడుతున్న చర్యల వివరాలను సమర్పించారు రాష్ట్ర డీజీపీ జిల్లాల వారీగా పనితీరును పరిశీలించి, దర్యాప్తుల నాణ్యతను మరింత మెరుగుపరచాలని, ప్రజలకు వేగవంతమైన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ

ప్రజల భద్రతే ప్రాధాన్యంగా ఎన్ హెచ్ 44 ను అనుకోని ఉన్న గ్రామలలో విలేజ్ రోడ్డు సేఫ్టీ కమిటీలను ఏర్పాటుతో పాటు గ్రామాల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు కూడా చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు ఈ ఆన్లైన్ క్రైమ్ రివ్యూ మీటింగులో జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తో పాటు అదనపు ఎస్పీ కె. శంకర్, డి. ఎస్పీ గద్వాల మొగిలయ్య, పి. సి. ఆర్. ఇన్స్పెక్టర్, గద్వాల, అలంపూర్, శాంతినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు హాజరయ్యారు.

# విద్యలో రాణిస్తేనే ఉన్నత శిఖరాలకు.

## నాగర్ కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి



నాగర్ కర్నూల్ నవంబర్ 20(వుదయం ప్రతినిధి)ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే విద్యలో రాణించాలని అందుకు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ డాక్టర్ మల్లురవి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్ లు పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్ అధ్యక్షతననిర్వహించిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ఎంపీ డాక్టర్ మల్లు రవి అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ , కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్సీ కుచు కుళ్ల దామోదర్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రముఖ కవి అందెశ్రీకి శ్రద్ధాంజలి ఘటించారు. సభలో వారు మాట్లాడుతూ గ్రంథాలయాలకు అన్ని వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులను మంజూరు చేయడం జరిగిందని వివరించారు. ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని దానిని అధగమించేందుకు కృషి చేయాలన్నారు. సమాజంలో అన్నిటికి మూలం విద్య అని డిజిటల్ లైబ్రరీలను సద్వినియోగం చేసుకొని ఉద్యోగ అవకాశాలలో రాణించాలని కోరారు. నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు విద్యను ఇష్టంతో అభ్యసించాలని కోరారు. భవిష్యత్తు ఉజ్వలంగా ఉండేందుకు పదవ తరగతి వరకు విద్యార్థులు చరవాణిలకు దూరంగా ఉంచాలని కోరారు. అనేకమంది పేద విద్యార్థులు విద్యలో రాణించి మహనీయులుగా ఎదిగారని వివరించారు. త్వరలో కోటి రూపాయల నిధులతో డిజిటల్ లైబ్రరీని ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ వసతిగురాళ్లతో పాటు త్వరలో 200 కోట్ల నిధులతో ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. గ్రంథాలయాల అభివృద్ధి కోసం తమ తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్ మాట్లాడుతూ జిల్లాలో లైబ్రరీలు అభివృద్ధి కోసం ఎంపీలు ఎమ్మెల్యేలు తమ తమ వంతుగా నిధులు కేటాయించి కృషి చేయాలని కోరారు. గ్రంథాలయాలకు రెగ్యులర్ లైబ్రరీలను నియమించాలని కోరారు. కల్వకుర్తిలో నూతన గ్రంథాలయ భవనం నిర్మాణం కోసం కోటి యాభై లక్షల రూపాయలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మంజూరు చేయించారన్నారు. త్వరలో భవన నిర్మాణం పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు.

# కాంగ్రెస్,బీజేపీ కలిసి కేటీఆర్పై కుట్ర

♦ కేటీఆర్ గారిపై ఏసీబీ విచారణకు గవర్నర్ అనుమతి ఇవ్వడం పై స్పందించిన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి

♦ బాసు హనుమంతు నాయుడు



గద్వాల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి)ప్రజల తరపున ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ను అక్రమ కేసులతో కట్టడి చేయాలని చూడడం మూర?త్వమే అని గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు ధ్వజమెత్తారు కేటీఆర్ పై ఏసీబీ విచారణకు గవర్నర్ అనుమతి ఇవ్వడంపై స్పందిస్తూ గురువారం రోజు ఓ ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్ములా ఈ రేసు అంశంలో రేవంత్ రెడ్డి సర్కారు మరోసారి డ్రామాలు మొదలుపెట్టింది అని ధ్వజమెత్తారు. ఇప్పటికే రెండు మూడు సార్లు కేటీఆర్ను ఏసీబీ విచా రించింది ఇప్పుడు కొత్తగా మరోసారి విచారణకు గవర్నర్ అనుమతి ఇవ్వడం ఏంటీ.? అని నిలదీశారు. ఇదంతా కేవలం మీడియాలో ప్రచారం కోసం,డైవర్షన్ డ్రామా మాత్రమేనని అన్నారు హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ని పెంచిన కేటీఆర్ పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి పెట్టుకున్నాడని అన్నారు కాంగ్రెస్,బీజేపీలు కలిసి కేటీఆర్పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా మరోసారి ప్రజల దృష్టిని మళ్లించే యత్నం ఇది అని ఆయన పేర్కొన్నారు. ఫార్ములా ఈ రేసుతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన కేటీఆర్పై బురద జల్లేందుకు చేస్తున్న కుటిల ప్రయోగం స్పష్టంగా కనిపిస్తుంది అని అన్నారు. మీ అక్రమ కేసులకు బీఆర్ఎస్ భయపడదు అని న్యాయ పరంగా చట్టపరంగా ఎదుర్కుంటాం అని పేర్కొన్నారు.

# జన హృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు కార్య కర్తల సమక్షంలో కేకు కట్ చేస్తున్న డాక్టర్ సంపత్ కుమార్



గద్వాల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి)అలంపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కాంగ్రెస్ నేత, మరియు ఎఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి.. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అల్లంపూర్ మండల అధ్యక్షులు అడ్డాకుల రాము,బైరాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జె రాజు, పాండు, మెన్నిపాడు మద్దిలేటీ, అలంపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బీమాపోగు వెంకటేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. గురువారం ఆయన జన్మదినం పురస్కరించుకొని హైదరాబాదులో సంపత్ ను కలిసి పూల బొకేలు అందజేసి శాలువాతో సత్కరించి అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సంపత్ కుమార్ తన రాజకీయ ప్రస్థానంలో భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవి బాధ్యతలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఒక మారుమూల గ్రామం లో జన్మించిన సంపత్ కుమార్ నేడు జాతీయ స్థాయి లో పేరు ప్రతిష్టలు పేరు గాంచి కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ, మల్లికార్జున్ కార్గే ల మన్ననలతో రాష్టంలో పార్టీకి విధేయు నాయకుడిగా దళిత జాతి ఆశ కిరణమై జన హృదయ నేతగా తెచ్చుకున్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తుమ్మల మహేష్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# లిసన్ టు చిల్డ్రన్ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్



మహబూబ్ నగర్ నవంబర్ 20(వుదయం ప్రతినిధి)జిల్లాలో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా యూనిసెఫ్ సహకారం తో ప్రయోగాత్మకంగా లిసెన్ టు చిల్డ్రన్ కార్యక్రమం అన్ని మండలాల,నగరపాలక సంస్థ,మున్సిపాలిటీ లలో 22 చోట్ల విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల,ఆర్.వి. ఎం.మెట్టు గడ్డ లలో లిసెన్ టు చిల్డ్రన్ ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పర్యవేక్షించారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బాల బాలికలతో మాట్లాడుతూ బాల బాలికలు పాఠశాల,ఇంటి లో,పరిసరాల్లో,వ్యక్తిగత సమస్యలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఏ అంశం పైన నైనా తమ సమస్యలు,అభిప్రాయాలు,సూచనలు రాత పూర్వకంగా గాని,లేదా మాట్లాడి గాని ఎటువంటి సంకోచం,భయం లేకుండా చెప్పాలని కలెక్టర్ తెలిపారు. తమ సమస్యలను ఎం.పి.డి.ఓ,తహశీల్దార్ కార్యాలయాల్లో గాని ఏర్పాటు చేసిన సజెషన్ బాక్స్ లలో కూడా తమ సమస్యలు,సూచనలు చెప్ప వచ్చని తెలిపారు. మండల కేంద్రాల్లో ఈ కార్యక్రమం మండల విద్యా శాఖ అధికారులు, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేసినట్లు తెలిపారు. ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభమయింది. విద్యార్థులు అందరూ ఉత్సాహంగా ఈ లిసెన్ టు చిల్డ్రన్ కార్యక్రమం లో పాల్గొన్నారు. బాలబాలికల నుండి వ్రాత రూపంలో, వినడం ద్వారా వారు వెల్లడించిన అభిప్రాయాలను, ఎదుర్కొంటున్న సమస్యలను క్రోడీకరించి జిల్లా కు పంపారు. వెల్లడించిన సమస్యల కు పరిష్కార మార్గాలు,బాలల హక్కుల రక్షణ, వేధింపుల నుండి రక్షణ,అన్ని విధాలుగా వారి సమగ్ర అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో మండల పర్యవేక్షక అధికారులు, ఎం.పి.డి.ఓ.లు,తహశీల్దార్ లు కార్య క్రమంలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి






నారాయణపేట నవంబర్ 20( వుదయం ప్రతినిధి)రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డి,హోంపంచాయతీ రాజ్ డైరెక్టర్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పంచాయతీ అధికారులతో సర్పంచ్ ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించాలని, ఎన్నికలను 3 విడతలలో నిర్వహించేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించాలని తెలిపారు.

# హుండీ ఆదాయం రూ. ౨౯.౯౨ లక్షలు



పాపన్నపేట నవంబర్ : 20(వుదయం ప్రతినిధి)ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. గురువారం వనదుర్గమ్మ ఆలయ సమీపం లోని గోకుల్ ఫంక్షన్ హాల్ లో ఆలయ ఈవో చంద్రశేఖర్,దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ సులోచన,మెదక్ ఇండియన్ బ్యాంక్ సిబ్బంది,శ్రీ వెంకట అన్నమాచార్య సేవా సమితి ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. 101 రోజులకు గాను హుండీ ఆదాయం రూ. 29 లక్షల 92 వేల 712 సమాకూరింది. ఈసందర్భంగా ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్,శ్యామ్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు,వికలాంగులకు కూచుకుళ్ళ ఫౌండేషన్ బాసట





నాగర్ కర్నూల్ నవంబర్ 20 (వుదయం ప్రతినిధి)గురువారం నాడు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో కూచుకుళ్ళ ఫౌండేషన్ తరపు నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ పాఠశాలలకు సుమారుగా 100 గ్రీన్ బోర్డ్స్ మరియు వికలాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే సతీమణి డాక్టర్కూచుకుళ్ళ సరిత ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొనే విద్యార్థిని విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడమే ఫౌండేషన్ యొక్క ముఖ్య ఉద్దేశమని భవిష్యత్తులో కూడా ఇంకా ఎన్నో సామాజిక కార్యక్రమాలు మా ఫౌండేషన్ తరపున చేస్తామని అన్నారువారితో పాటు ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



నాగర్ కర్నూల్ నవంబర్ 20 (వుదయం ప్రతినిధి)గురువారం నాడు జిల్లాలోని బిజినపల్లి మండల పరిధిలోని మంగనూర్ మరియు లట్టుపల్లి గ్రామంలో ఐకెపి వారి ఆధ్వరం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారుఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, వ్యవసాయ అధికారులు, రెవిన్యూ అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# పాదయాత్రను విజయవంతం చేయండి...

కోరుట్ల నవంబర్ 20 (వుదయం ప్రతినిధి) దేశ నిర్మాణ దిశగా యువతలో స్ఫూర్తిని నింపుతున్న సర్దార్ ఏ150 యూనిటీ మార్చ్ కోరుట్ల కు సంబంధించిన తేదీ 22 11 2025 ఉదయం 9 గంటలకు కోరుట్ల మినీ స్టేడియం ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి బయలుదేరి నంది కమాన్ చౌరస్తా కార్గిల్ చౌరస్తా శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ గాంధీ రోడ్ మీదుగా కోరుట్ల మినీ స్టేడియం ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు కొనసాగుతుంది కావున సర్దార్ఏ150 యూనిట్ మార్చిలో (పాదయాత్రలో) చురుకుగా పాలు పంచుకోవాల్సిందిగా యువతకు విద్యార్థులకు ఎన్సిసి ఎన్ఎస్ఎస్ భారత్ స్కాట్ సైడ్ గైడ్స్ విద్యార్థులకు ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులు పత్రికా ప్రతినిధులు తెలంగాణ పౌరులు అధిక సంఖ్యలో పాల్గొని పాదయాత్రను విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నట్లు మేరా యువభారత్ డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ ఎం వెంకట్ రాంబాబు తెలిపారు